నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, జనవరి 6 : మండల పరిధిలోని బండమాదారం, శ్రీరంగవరం, రాయిలాపూర్ గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ పవన్ చందు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ శ్రీరంగవరం, రాయిలాపూర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల దృష్ట్యా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో ఉండదని తెలిపారు.

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు సరఫరా ఉండదన్ని ఏఈ విజయ్ కుమార్ పేర్కొన్నారు. కేవీ రెడ్డి నగర్, సాయి గీతాశ్రమ ఫీడర్ల పరిధిలో కరంట్ వైర్లకు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలిగిస్తున్నందున నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రెస్టేజ్ పార్కు, పీటీసీ కండ్లకోయ, ఐఓసీ ప్రెటోల్ బంక్, బిక్ బాస్కెట్, బైసాకి దాబా, మధుగుప్త గోదాం, సత్వావ్ రెస్టారెంట్, సౌమ్యా స్టీల్ ప్రాంతాల్లో కరంట్ నిలిపివేయబడుతుందని తెలిపారు.

పీర్జాదిగూడ : మేడిపల్లి సబ్‌స్టేషన్ పరిధి పీ అండ్ టీ కాలనీ సబ్‌స్టేషన్ 33/11 కేవీ ఫీడర్ ప్రాంతాల్లో మరమతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ హరినాథ్ తెలిపారు. ఫీడర్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీ, వెస్ట్ కమలానగర్, విశ్వంవిహార్ కాలనీ, సుమ రెసిడెన్సీ, గురు ఎన్‌క్లేవ్, భరత్‌పురి కాలనీ, అయోధ్య కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, వరంగల్ జాతీయ రహదారిలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

పోచారం : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 7న విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సప్తగిరి కాలనీ, కొర్రెముల, వెంకటాపురం, తెనుగుగూడెం, మక్త, డబుల్ బెడ్ ఇండ్లు, బాలాజీ నగర్, సాదత్‌అలీ గూడ, సుభ్రబాత్ టౌన్‌షిప్, ఓయూ కాలనీ, కొర్రెముల్ ఎక్స్‌రోడ్స్, మహలక్ష్మీపురం, సురేందర్‌రెడ్డి నగర్, బాబానగర్, గణేశ్ నగర్, ఎస్.పి. కాలనీ, వీకర్‌సెక్షన్ కాలనీ, వెంకటాద్రి టౌన్‌షిప్, విజయపురి కాలనీ, శివాజీ నగర్, డాక్టర్స్ కాలనీ, యాదాద్రి కాలనీల్లో సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

ప్రభుత్వాల మధ్య సమన్వయం లేదు

చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటలను కలిసి వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చిన ఎమ్మెల్యే బండారి

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని అభినందిస్తున్న నాయకులు

కాప్రా : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంలేదనీ, చర్లపల్లి రైల్వే టర్మినల్‌కు వెళ్లడానికి రహదారులు ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే పలువ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చర్లపల్లికి సరియైన రోడ్డు సౌకర్యాలు కల్పించాలని, ఇక్కడ నుంచి విజయవాడకు పోవడానికి ఎంతటైం పడుతుందో సిటీ నుంచి ఇక్కడికి రావడానికి అదే టైం పడ్తుంద న్నారు. కొత్తగా ఏర్పాటైన చర్లపల్లి రైల్వే టర్మినల్ భవన సముదాయంలో లోకల్ వాళ్లకు ఉద్యోగవకాశాలు కల్పించాలనీ, ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జిని అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. చర్లపల్లి వెళ్లే రహదారుల్లో స్ట్రీట్ లైట్లు లేవనీ, చాలా ఇబ్బందులు ఉన్నాయనీ, సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

కులవృత్తులకు అండగా ఉంటాం

మల్కాజిగిరి : కులవృత్తులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరిలో రజక సంఘం భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి చేసినందుకు నాయకులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, పాండు, మోహన్, జైహింద్, కృష్ణ, ముని, నర్సింహ, రామ్, ప్రసాద్, హనుమంత్, జనార్దన్ పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా నారాయణ శర్మ



కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న తటాకం నారాయణ శర్మ, పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 6 : కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా తటాకం నారాయణ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఈఓ సుధాకర్ రెడ్డి ఆలయ మండపంలో నారాయణ శర్మతో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ దంపతులను స్వామివారిని దర్శించుకున్న తర్వాత ఆలయ పండితులు సన్మానించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వజ్రేశ్ యాదవ్, నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు చైర్మన్‌ను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

బ్యాడ్మింటన్‌కు మరింత ప్రోత్సాహం

పుల్లెల గోపీచంద్‌ను కలిసిన నూతన అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, బాబు

నేరేడ్‌మెట్, జనవరి 6 : బ్యాడ్మింటన్‌కు మరింత ప్రోత్సాహం అందించాలని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని పుల్లెల గోపిచంద్ అకాడమీలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. గోపీచంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ మాజీ ఇంటర్ నేషనల్ క్రీడాకారుడు, నూతన అధ్యక్షుడు కె. లక్ష్మన్ మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్‌లో మరిన్ని పథకాలు సాధించే దిశగా సమకారం అందిస్తామని, వికారాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అంతర్జాతీయంగా సత్తాచాటాలన్నదే లక్ష్యమని లక్ష్మణ్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ వైస్ ప్రెసిడెంట్ జి.రమేశ్, జనరల్ సెక్రటరీ యు.వి.ఎన్. బాబు, జాయింట్ సెక్రటరి ఆర్. సుభాష్‌రెడ్డి, కోశాధికారి పి.వి.ఎల్. కుమార్, మెంబర్లు ఎం.విజయ్ కుమార్ రెడ్డి, ఆనెకాళ్ల వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

అధ్యాపక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు

మేడ్చల్ : అధ్యాపకులు ఎఫ్‌డీపీల ద్వారా బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీఎంఆర్ టీసీ డైరెక్టర్ రాజిరెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో సోమవారం ' రోల్ ఆఫ్ ఫ్యాకల్టీ ఇన్ మౌల్డింగ్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్' పై అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. బోధించే విషయంపై అవగాహన కలిగి ఉండి, పరిజ్ఞానాన్ని పెంచుకొని బోధనా నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. వినూత్న పద్ధతులను అవలంభించి, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలన్నారు. రిసోర్స్‌పర్సన్ ప్రొ.ఎం.ఎల్. సాయికుమార్ అధ్యాపకులకు బోధనా నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో 65 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్ నుంచి మూడు కొత్త రూట్లలో ఆరు బస్సులు

కాప్రా : ఈసీఐఎల్ నుంచి మూడు కొత్తరూట్లలో రెండు బస్సుల చొప్పున ఆరు, ఈసీఐఎల్ నుంచి పటాన్‌చెరు రూట్‌లో 12 ట్రిప్పులతో మరో బస్సును ప్రారంభించనున్నట్టు కుషాయిగూడ డిపో అధికారులు తెలిపారు. సోమవారం డిపో అధికారులు కొత్త రూట్లలో వివరాలను వెల్లడించారు.

1. 6 ఎస్/ 47 డబ్ల్యూ – రెండు బస్సులు (ఒక మెట్రోఎక్స్‌ప్రెస్, ఒక మెట్రోడీలక్స్), ఈసీఐఎల్, హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, తార్నాక, ఫీవర్ హాస్పిటల్, నారాయణ గూడ, లడ్డీకాపూల్, మెహదీపట్నం, ఖాజాగూడ ఎక్స్‌రోడ్డు, ఇన్ఫోసిస్, వేవ్‌రాక్

2.16 ఏ / 47 డబ్ల్యూ –రెండు బస్సులు (ఒక మెట్రో ఎక్స్‌ప్రెస్, ఒక మెట్రో డీలక్స్) – ఈసీఐఎల్, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, పంజాగుట్ట, ఎల్‌వీ ప్రసాద్, హైటెక్ సిటీ, టీసీఎస్, త్రిపుల్ ఐటీ, వేవ్‌రాక్

3.17హెచ్/47 డబ్ల్యూ –రెండు బస్సులు (ఒక మెట్రో ఎక్స్‌ప్రెస్, ఒక మెట్రో డీలక్స్) – ఈసీఐఎల్, హెచ్‌బీ కాలనీ, లాలాపేట్, సికింద్రాబాద్, పంజాగుట్ట, ఎల్‌వీ ప్రసాద్, హైటెక్ సిటీ, టీసీఎస్, త్రిపుల్ ఐటీ, వేవ్‌రాక్

ఈసీఐఎల్ నుంచి పటాన్ చెరువు (మూడు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు) – ఈసీఐఎల్, నేరేడ్‌మెట్, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, బాలానగర్, కూకట్‌పల్లి, పటాన్‌చెరు (12 ట్రిప్పులు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు – గంటకు ఒక ట్రిప్పు చొప్పున)

రోడ్డు భద్రతా వారోత్సవాలు

ఉప్పల్, జనవరి 6 : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉప్పల్ ఆర్టీఓ పరిధిలోని చర్లపల్లిలో రవాణాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత చట్టాలపై అవగాహన ఉండాలని, నిబంధనలు పాటించాలన్నారు. అప్రమత్తత అవసరమని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఎంవీఐ రవీందర్‌రెడ్డి, ఉమ, శ్రీనివాస్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

8న ముగ్గుల పోటీలు

మల్లాపూర్ : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ మౌలాలీ ఫేస్ – 2 అసోసియేషన్ ఆవరణలో 8న ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటాచారి తెలిపారు. బహుమతులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనే వారు కలర్లు, సామగ్రి తెచ్చుకోవాలని, ఉదయం 9 : 30 వరకు అసోసియేషన్ కార్యాలయంకు చేరుకోవాలని తెలిపారు.

ఇబ్బందులు పడకుండా రోడ్డు వేస్తాం

ప్రజలు ఇబ్బందులు పడకుండా రోడ్డు పనులను పూర్తి చేస్తామని హెచ్‌ఆర్‌డీసీఎల్ ఈఈ విఠలయ్య అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి – రాంపల్లి రోడ్డు, నాగారం – యంనంపేట్ వరకు చేపట్టిన రోడ్డు వైడింగ్ పనుల ఆలస్యంతో ఇబ్బందులు పడుతున్నామని రాంపల్లి గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఈఈ పనులను సోమవారం రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండి అంజయ్యగౌడ్, పెట్టయ్య గౌడ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

- మేడ్చల్ కలెక్టరేట్

తాగునీరు, విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం

తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. 16 వార్డులో చైర్‌పర్సన్ సోమవారం పర్యటించి ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవుతుండడంతో విద్యుత్ ఏఈని పిలిపించి మరమ్మతులు చేయించారు. తాగునీటి పైపులైన్ లీక్ అయితున్నందున పైపులైన్ నిర్మాణ పనులను చేయించారు. కార్యక్రమంలో విద్యుత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

- ఘట్‌కేసర్

మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరేడ్‌మెట్, జనవరి 6 : మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ అన్నారు. సోమవారం వాణినగర్‌లో స్థానికులతో కలిసి పాదయాత్ర చేయగా డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

శామీర్‌పేట, జనవరి 6 : తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు పోతాయిపల్లి ఎల్‌ఆర్ గ్రీన్ హోమ్స్, న్యూ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు తూంకుంట మున్సిపాలిటీ కార్పొరేషన్ కమిషనర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఆ కాలనీల్లో డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోపు శ్రీనివాస్, సభ్యులు విజయ్, అరుణ్‌నాయక్, ఆంటోని, అజయ్, రవికిరణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు ఎలిజాల నాగేశ్ గౌడ్ ఆధ్వర్యంలో రాంపల్లికి చెందిన పద్మకు రూ.57 వేలు, శ్రీశైలంకు రూ. 45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం అందజేశారు. కో–ఆప్షన్ సభ్యులు అశోక్‌గౌడ్, నాయకులు అంజయ్యగౌడ్, పెంటయ్యగౌడ్, శంకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మేడ్చల్, జనవరి 6 : మృతి చెందిన ఈఎంఆర్ఐ ఉద్యోగి కుటుంబానికి సంస్థ నుంచి రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మేడ్చల్‌లో ఉన్న 104 కార్యాలయంలో హెల్త్ అడ్వైజర్‌గా పని చేస్తున్న భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భార్య సాగరికకు కార్యాలయంలో రూ.5 లక్షల చెక్కును హెచ్‌ఆర్ మేనేజర్ కిరణ్‌కిశోర్ సోమవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈఎంఆర్ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్‌లో పని చేస్తున్న ఉద్యోగి మృతి చెందితే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్టు తెలిపారు.

శామీర్‌పేట : మజీద్‌పూర్‌నకు చెందిన అంతాయిపల్లి బాలమ్మ (95) సోమవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రూ.5 వేలు సాయం చేశారు. తుంకి వెంకటేశ్, జీడిమెట్ల మల్లేశ్, మల్లేశ్, అంతాయిపల్లి నాగేశ్, అనంగల్ మహిపాల్, నర్సింహ, బాబు, కుమారస్వామి, వెంకటేశ్, కుమార్, వెంకటేశ్, నర్సింహ రావు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్,జనవరి 6 : ప్రజావాణి వినతులను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 114 వినతులు వచ్చాయని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజల అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్పందించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారించాలి

తూంకుంట – కొంపల్లి రోడ్డులో ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలిస్తున్న పేట్‌బషీర్‌బాగ్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, జనవరి 6 : ప్రమాదాల నివారణపై దృష్టి సారించి ప్రయాణికులు, వాహనదారులకు సహకరించాలని పేట్‌బషీర్‌బాగ్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ – కొంపల్లి రోడ్డులో ప్రధాన కూడళ్లు, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సోమవారం మున్సిపల్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఏసీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలు, ప్రధాన కూడళ్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గుంతల రోడ్డుకు మరమ్మతులు చేసి సమాంతరంగా మట్టిని ఏర్పాటు చేయాలన్నారు. లైటింగ్ ఏర్పాటు చేయడం, మూలమలుపులు, లింకు రోడ్లలో కొత్తగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కొంపల్లి – తూంకుంట దారిలోని సాయిగీత ఆశ్రమం, దేవరయాంజాల్, పోతాయిపల్లి, తూంకుంట వరకు ప్రధాన చౌరస్తాను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఆర్ అండ్ బీ ఏఈ ధరణిధర్‌రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, మున్సిపల్ డీఈ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతికాలనీలో అభివృద్ధి పనులు చేశాం

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు మమత, అనిత

మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

మేడ్చల్ కలెక్టరేట్ : ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేశామని కౌన్సిలర్లు కౌకుంట్ల మమత, కోమిరెల్లి అనిత అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డులలో రూ. 35 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం కౌన్సిలర్లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. వార్డులలోని ప్రతికాలనీలో రోడ్డు, డ్రైనేజీ పనులతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి వివిధ కాలనీ వాసులు గోపాల్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, బాలరాజ్, యాదగిరి, రామకృష్ణా, నరహరి రెడ్డి, నవీన్, నరేందర్ రెడ్డి, రాజేశ్, సుహాసిని, నళిని, చంద్రకళ, లక్ష్మి, మానస, మౌనిక, సురేశ్ పాల్గొన్నారు.

మల్లాపూర్ : డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించాలని మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ కాలనీవాసులు కార్పొరేటర్ ప్రభుదాస్‌కు విన్నవించారు. ఎన్టీఆర్ నగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటించి డ్రైనేజీ, తాగునీటి సరఫరాపై కాలనీ వాసులతో చర్చించి పరిష్కరిస్తానన్నారు. దశలవారీగా పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాలనీలో సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వాసుచారి, అంజి పాల్గొన్నారు.

ఉప్పల్ : సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం ఓల్డ్ విలేజ్‌లో సీసీరోడ్డు ప్రాంతంలో తాగునీటి పైపులైన్ పనులను సోమవారం పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పైపులైన్ పనులు పూర్తిచేసి, రోడ్డు పనులు చేపడతామన్నారు. కాలనీలో సమస్యలను గుర్తించి, దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్‌రెడ్డి, కట్ట బుచ్చన్న, భరత్, రామచందర్, ఖాదర్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కూలీ ఆత్మహత్య

శామీర్‌పేట, జనవరి 6 : ఓ కూలీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శామీర్‌పేట పీఎస్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. జీవనోపాధి కోసం వచ్చిన బిలాష్‌కుమార్(23) మజీద్‌పూర్‌లో కిరాయికి ఉంటూ స్థానికంగా ఉన్న హెచ్‌బీఎల్ కంపెనీలో కూలీ పని చేసుకుంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం పని ముగించుకుని వచ్చి తన ఇంట్లోని పెంట్‌హౌస్‌లో టవల్‌తో ఉరి వేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని మృతికి ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలేమైన ఉన్నాయా.. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఫుడ్ ఫెస్టివల్

వినాయకనగర్ డివిజన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. పులిహోర, పాయసం, చక్కర పొంగలి, తెలంగాణ వంటలైన సర్వపిండి, నాటుకోడి పులుసు మొదలైన 35 రకాల వంటలను విద్యార్థులు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కొనుగోలు చేశారు. ప్రిన్సిపాల్ బండి రాజు మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే పిల్లలు వంటలు నేర్చుకోవడం వల్ల ఆసక్తి ఏర్పడుతుందన్నారు.

- నేరేడ్‌మెట్

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

పోచారం : పోచారం మున్సిపాలిటీలోని నిహక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు కరాటే చాంపియన్ షిప్‌లో ప్రతిభను కనబర్చారు. 5న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన వైట్ బెల్ట్ ఇన్ కరాటే చాంపియన్‌లో పలుస్థాయిల్లో విజయం సాధించారు. పాల్గొన్న 17 మంది విద్యార్థుల్లో నలుగురు బంగారు, ఒకరు రజత,12 మంది కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించింది.

బహుమతులు ప్రదానం

మల్లాపూర్ : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ తిరుమల నగర్ కాలనీలోని జీహెచ్ఎంసీ మైదానంలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు కార్పొరేటర్ జె. ప్రభుదాస్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, అమరేంద్రబాబు, ముత్యం వెంకన్న గౌడ్, బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి మునిగంటి రాంప్రదీప్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణ మోహన్, శేఖర్, రంగసాయి, మురళీ కృష్ణ, శ్రీనివాస్, శశికళ పాల్గొన్నారు.